తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
05 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

By
Smt. Anita Ramachandran I.A.S.,
Commissioner,
PanchayathRaj & Rural Development
Date:04.04.2024
I&PR

త్రాగునీటి సమస్య తలెత్తకుండా

పటిష్ట చర్యలు చేపట్టాలి

- వేసవిలో ప్రతి చివరి గ్రామానికి త్రాగునీరు చేరాలి
- అధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలి
- ప్రత్యేక అధికారి,రాష్ట్ర పిఆర్ అండ్ ఆర్డీ కమీషనర్ అనితా రామచంద్రన్

సూర్యాపేట ప్రతినిధి , నలగొండ బ్యూరో, (జనంసాక్షి): జిల్లాలో ఈ వేసవిలో ప్రతి చివరి గ్రామా నికి త్రాగునీరు అందాలని ప్రత్యేక అధికారి, రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ అనితా రామచంద్రన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ లో త్రాగునీటిపై ఏర్పాటు రివ్యూ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావుతో

మిగతా 5లో..

వార్తా 5లో..

టీఎస్యూటీఎఫ్ ఆధ్వర్యంలో

ఇఫ్తార్ విందు

రోడ్డు ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీ సమీపంలోని హైవే వద్ద ప్రమాదవశాత్తు లారీని ఆటో ఢీ కొన్న ఘటనలో ఇద్దరు మహిళలతో పాటు చిన్నారి మృతి చెందింది. ఈ ఘటనపై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్ ద్వారా దిగ్గ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు తక్షణమే వైద్యం అందించాలని, అలాగే తీవ్రంగా గాయపడి విషమంగా ఉన్నవారికి మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్ లోని గాంధీ హాస్పిటల్, నిమ్స్ కు తరలించాలని సూచించారు. డాక్టర్లను, బెడ్స్ ను ఏర్పాటు చేయనైనదని సూర్యాపేట, హైదరాబాద్ లో మెరుగైన వైద్య సేవలు కల్పించడం జరిగిందని, అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

మహిళా రక్షణలో షి టీమ్ బృందాలు

జిల్లా యస్.పి చందనా దీప్తి
సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్,వాట్స్ అప్, ఇన్స్టాగ్రం లాంటి వాటి పట్ల జాగ్రత్తా

షి-టీమ్
అవగాహన సదస్సు

నల్గొండటౌన్, ఏప్రిల్ 04(జనంసాక్షి)
నల్లగొండ జిల్లా షి టీమ్ బృందాలు మహిళా రక్షణలో ముందుంటూ ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ రక్షణ కల్పిస్తుందని, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా యస్పి గారు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో మార్చ్ నెలలో మొత్తం 12 ఫిర్యాదులకు రాగ వాటి విచారణ అనంతరం

మిగతా 2లో..

అన్ని గ్రామాలలో ఐకెపి కేంద్రాలను

వెంటనే ప్రారంభించాలి

- ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి
- కరువు మండలాలను ప్రకటించాలి
- కరువు సహాయక చర్యలను వెంటనే చేపట్టాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

వార్తా 5లో..

కొనసాగుతున్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఉత్సవాలు

చింతపల్లి ఏప్రిల్ 04(జనంసాక్షి):
చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి , అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల్ బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్ కుర్మేడు గ్రామ పంచాయతీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, బిఆర్ఎస్ నాయకులు నాదిరి శ్రీశైలం కృష్ణ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీ కొన్న ఆటో

ఇద్దరు మహిళలు చిన్నారి మృతి
రోడ్డు ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీ సమీపంలో హైవేపై ప్రమాదవశత్తూ లారీని ఆటో డికొన్న ఘటనలో ఇద్దరు మహిళలతో పాటు ఒక చిన్నారి మృతి చెందింది.పలువురు గాయపడ్డారు.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన జిల్లా కేంద్రంలో

మిగతా 2లో..



పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..

- భజన వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..

బూర్గంపహాడ్ ఎప్రిల్ 04 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో భారతి భవన్ ప్రాంగణం నందు పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం జరిగిన నరసింహారావు - జయమ్మ దంపతుల కుమారుడు సందీప్ - కల్పన ల వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

- సాంబ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పాయం.

బూర్గంపహాడ్ మండల బి సి సంఘం అధ్యక్షులు దాసరి సాంబ శివరావు జన్మదిన సందర్భంగా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

- గౌతమిపురంలో దివ్య ప్రతాణం వేడుకలో.

బూర్గంపహాడ్ మండలం గౌతమిపురం కాలనీలో శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ధామల్ల రాములు - రమణ దంపతుల కుమార్తె దివ్య ప్రతాణం వేడుకలో పాల్గొని కాబోయే వధువుని ఆశీర్వదించి నూతన వస్త్రములు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుంది

గోడిశాల రామనాధం..

- అచ్చ నవీన్ కు దక్కిన గౌరవాన్ని స్వాగతించిన మండల అధ్యక్షుడు.

- మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కారం..

పినపాక, మార్చి 04(జనం సాక్షి):

మండలంలోని గోపాలరావ్ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనేత అచ్చ నవీన్, కాంగ్రెస్ పార్టీకి చేసిన విస్తృత సేవలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ సమూచిత స్థానం కల్పించింది. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో కన్వీనర్ గా నియమించి అరుదైన గౌరవం కల్పించింది. ఈ మేరకు జాతీయ కాంగ్రెస్ యువజన సోషల్ మీడియా అధ్యక్షులు మను జైన్ ఉత్తర్వులు జారీ చేసారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసే ప్రతి కార్యకర్తకు సమచిత స్థానం దక్కుతుందని, తనకు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని జీవితాంతం కాంగ్రెస్ పార్టీకి తన సేవలందిస్తానని నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు రామనాధం ఆధ్వర్యంలో నవీన్ ను శాలువాతో సత్కరించి, పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిసె వసుల దాహార్తిని తీర్చండి..

ఇల్లందు ఎంపీపీకి, ఫారెస్ట్ వారికి, సిపిఎం పార్టీ నాయకుల వినతి..

ఇల్లందు ఏప్రిల్ 4 (జనంసాక్షి) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లందు పట్టణంలోని ఎంపీపీ చీమల నాగరత్నంకు,కోర్టు ఏరియాలో గల ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయం, కార్యాలయంలో ఫారెస్ట్ డివిజనల్ అధికారి వెంకన్న శ్రీ వెంకన్న కి ఫారెస్ట్ రేంజర్ అధికారి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇల్లందు మండల సిఎస్పి బస్తీ రాజు నగర్ శివారు ప్రాంతంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న గుడిసె వాసులకు నీటి సౌకర్యం కల్పించాలని సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. సున్నం రాజయ్య నగర్ దేవులపల్లి యాదయ్య నగర్ మల్లు స్వరాజ్యం నగర్ లో గత ఐదు సంవత్సరాలుగా పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని వారికి తాగునీరు అందించడంలో ఫారెస్ట్ అధికారులు ఆ భూమి తనదేనని తాగునీరు ఇవ్వకుండా చేస్తున్నందున గుడిసె వాసులందరూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫారెస్ట్ కార్యాలయానికి వచ్చి అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు ఈ సందర్భంగా జరిగిన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఇల్లు లేని గిరిజనులు ఇతర పేదలు ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నారని వారికి తాగునీరు విద్యుత్తు స్థానిక సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గత నాలుగు రోజుల క్రితం మన స్థానిక శాసనసభ్యులు ఇవ్వాలని తాగునీరు ఇవ్వాలని ఆదేశించిన ప్పటికీని ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు త్రాగునీరు ఇవ్వకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డగిస్తున్నారని కావున ఎంతో కాలంగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజల్నికానికి తగులోది ఇవ్వడంలో అడ్డుపడకూడదని ఫారెస్ట్ అధికారులు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులలో జంతువులు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నాయి అనే నేపంతో అటవీశాఖ కొన్ని వేల కోట్ల రూపాయలు కేటాయించి చెక్ డ్యాములు, నీటితొట్టీలు తదితర తాగు నీటి వసతులు జంతువులకు కనిపిస్తున్నారని కానీ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరు పేద బడుగు బలహీన వర్గ ప్రజానీకానికి తాగునీరు ఇవ్వొద్దని వారించండో ఎంతవరకు సబబో అధికారులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణం మాకు తాగలేదు అందించి మేలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం వేలాది కోట్ల రూపాయలు వెచ్చించిందని కావున మాకు తాగునీరు తక్షణమే అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు ,వీరభద్రం దా శ్రీరావత్ రాందాస్ వీరభద్రం వెంకన్న, హుస్సేన్, మల్లయ్య, సంతోష ,కౌసల్య, కోటమ్మ, రజియా, హబీబున్నిస, విజయ, సుజాత, నీలా రాణి, మంగ, భవాని,పద్మ, కమల,జ్యోతి, ఎస్తేరు, మలేఖ తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడ మహాసభ ను విజయవంతం చేయండి: గొడిశాల రామనాధం..

పినపాక, మార్చి 04(జనం సాక్షి):

పినపాక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఈ నెల 6 వ తారీకున హైదరాబాద్ తుక్కుగూడ లో జరిగే కాంగ్రెస్ మహాసభ ను మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ,వివిధ అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో బయలుదేరి మహాసభ ను విజయవంతం చేయగలరని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తలకు, నాయకులకు మండల అధ్యక్షులు గోడిశాల రామనాధం దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీ కొన్న ఆటో

ప్రభుత్వ జనరల్ హాస్పటల్‌కు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. గాయాల పాలైన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో డాక్టర్లతో మాట్లాడి హైద్రాబాద్‌లోని గాంధీ హాస్పిటల్, నిమ్స్ కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షతగ్రాతులకు తక్షణ వైద్యసేవలు అందించేందుకు జిల్లా కేంద్రంలోని హాస్పటల్‌లో 15 టీములలలో 30 మంది డాక్టర్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అదే విధంగా హైద్రాబాద్‌లో గాంధీ, నిమ్స్ హాస్పటల్‌లలో డాక్లర్లతో మాట్లాడి వైద్యసేవలకు సిద్ధం చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, వైద్యారోగ్యశాఖ కమీషనర్‌కు సమాచారం అందించామని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ వేణుమాధవ్, తహాశీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, డిఎస్పి రవి తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీ వద్ద జాతీయరహదారిపై ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై మాజీ మంత్రి, సూర్యాపేట

ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు.ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హేగ్డే లను కోరారు.మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ప్రమాద ఘటనలో ముగ్గురు మృత్యువాత పడటంతో పాటు 14 మందికి పైగా గాయపడ్డారు.

9న ఆర్‌సీఎం నూతన బిషప్ సగిలి ప్రకాష్ బాధ్యతలు స్వీకరణ

వేడుకకు హాజరుకానున్న వివిధ రాష్ట్రాల పీఠాధిపతులు

ఖమ్మం, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : ఆర్.సి.యం ఖమ్మం పీఠం నూతన బిషప్‌గా సగిలి ప్రకాష్ బాధ్యతల స్వీకరణ మహోత్సవం ఈ నెల 9న జరుగుతుంది. జగద్గురువు పోప్ ఫ్రాన్సిస్‌చే నియమితులైన ప్రకాష్ బాధ్యతల స్వీకరణ వేడుక ఖమ్మం కరుణగిరి కేథడ్రల్ చర్చ్ ప్రాంగణంలో జరగనుండగా ఈ వేడుకలకు వివిధ రాష్ట్రాల పీఠాధిపతులు అతిథులుగా హాజరుకానున్నారు. హైదరాబాద్ ఆర్చ్ బిషప్ ఆంథోనీ, కడప బిషప్ డాక్టర్ గాలి బాలి, ఖమ్మం ప్రస్తుత ఇంచార్జీ బిషప్ డాక్టర్ ఉడుముల బాల అతిథులుగా హాజరై ఈ వేడుకను నిర్వహిస్తారు. వరంగల్ పీఠంలో మత గురువుగా పలు సంవత్సరాలు ఆధ్యాత్మిక సేవలు అందించిన సగిలి ప్రకాష్ ప్రస్తుతం తిరుపతి పీఠంలో మత గురువుగా బాధ్యతలు నిర్వహిస్తూ జగద్గురువు పోప్ ఫ్రాన్సిస్ ఆదేశాలతో ఖమ్మం పీఠాధిపతిగా నియమితులయ్యారు. మహానందిపల్లి గ్రామానికి చెందిన ప్రకాష్ పదవ తరగతి వరకు సెయింట్ జోసెఫ్ బోర్డింగ్ హైస్కూల్లో విద్యాభ్యాసం పూర్తి చేసి అనంతరం పూనమల్లి సెమినరీ లో ఫిలాసఫి థియలాజికల్ కళాశాలలో మత గురువు గా శిక్షణ పొంది 1984లో మత గురువుగా బాధ్యతలు చేపట్టారు. డాన్ బాస్కో జీవిత చరిత్రకు ప్రభావితులైన ప్రకాష్ యువత, విద్యా, వైద్యం అంశాలలో సంపూర్ణ సేవలు అందించారు. అంచెలంచెలుగా నిర్వహించిన సేవలకు గాను నేషనల్ యూత్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి జాతీయస్థాయిలో యువ చైతన్యం కోసం అలుపెరగని సేవలందించారు. ప్రతిష్టాత్మక బెంగళూరు సెయింట్ జాన్ మెడికల్ కాలేజ్ మెడికల్ బోర్డు డైరెక్టర్గా నిర్వహించిన సేవలు ప్రశంసలందుకున్నాయి. చార్లెస్ ద ఫుక్కో జీసస్ కారెదాస్ పీస్ ఫెడరినిటీకి ఆసియాఖండ కమిటీ కౌన్సిలర్‌గా అంకితభావంతో సమర్థవంతంగా పనిచేసి అంతర్జాతీయ ఖ్యాతి పొందారు. ఈ మూడు సంస్థలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించిన సగిలి ప్రకాష్ తొలి తెలుగు వ్యక్తి కావడం విశేషం. జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో తెలుగు వారి ఖ్యాతిని ఇనుమడింప చేసిన సగిలి ప్రకాష్ బాధ్యతల స్వీకరణ వేడుక ఈ నెల 9న తెలుగు సంవత్సరాది పర్వదినం రోజునే నిర్వహిస్తుండడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ వేడుక జరిగే ఖమ్మం కరుణగిరిలోని డివైన్ మెర్సి కేథడ్రల్ క్యాంపస్ ను శోభాయమానంగా ముస్తాబు చేస్తున్నారు.

జయ పాఠశాలలో ఘనంగా కిండర్ గార్టెన్ కన్వొకేషన్ వేడుకలు

JAYA BLOSSOMS
KINDERGARTEN CONVOCATION
JAYA

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి) : జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో కిండర్ గార్టెన్ కన్వొకేషన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు వివిధ పాటలకు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జయ పాఠశాల డైరెక్టర్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేలా విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. తమ పాఠశాల విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలలో జాతీయస్థాయి ర్యాంకులను సాధించడం ఆనందంగా ఉందన్నారు. తమకు అన్ని విధాలుగా సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల కూలీలకు కనీస వేతనం పెంచే విధంగా చర్యలు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 4 (జనంసాక్షి)

ఉపాధి హామీ పనుల కింద కూలీలకు కనీస వేతనం 300 రూపాయలు వచ్చే విధంగా చూడాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ అనిత రామచంద్రన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో ఆమె గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ అధికారులతో ఉపాధి హామీ పథకంపై సమీక్షించారు. మార్చి 31 నాటికి పనిచేసిన కూలీలకు సంబంధించిన డేటా ఎఫ్ టి వో ను జనరేట్ చేయాలని, ప్రతిరోజు కూలీల సంఖ్య, వేతనం సమీక్షించాలన్నారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్య పెరిగే విధంగాచూడాలని,కూలీలు పనిచేసే చోట తప్పనిసరిగా తాగునీరు,నీడ ఏర్పాటు చేయాలని అన్నారు. కూలీల కనీసం వేతనం 300 రూపాయలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్ల పరిశీలనను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, డిఆర్డిఓ నాగిరెడ్డి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,డిపిఓ మురళి, ఎంపీడీవోలు, ఎంపీఓ లు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

"VOTE FOR SURE"
SWEEP 2024
Election Commission of India
The Indian EXPRESS

నలంద స్కూల్ విద్యార్థికి ప్రథమ బహుమతి



ఖమ్మం (జనంసాక్షి): ఖమ్మం నగరంలోని ఖానాపురం హవేలీ పరిధిలో ఉన్న నలంద స్కూల్ విద్యార్థి 5కే రన్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు స్కూల్ కరస్పాండెంట్ కుడారపు సూరిబాబు తెలియజేశారు. ఈ 5కే రన్ కాంపిటీషన్లో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కొయ్యడ మస్తాన్ ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ చేతుల మీదుగా బహుమతిని అందుకున్నాడు. దీంతోపాటు అహ్మదాబాద్ లో జరిగిన 19వ నేషనల్ ఇంటర్ డిస్టిక్ జూనియర్ అథ్లెటిక్ పోటీల్లోనూ మూడవ స్థానంలో నిలిచి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశాడు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి మస్తాన్ ను పాఠశాల కరస్పాండెంట్ కుడారపు సూరిబాబు, ప్రిన్సిపల్ కె ఉషా మాధురి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

వద్దిరాజు ప్రమాణస్వీకారం

ఖమ్మం (జనంసాక్షి) : రాజ్యసభ సభ్యులుగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర ప్రమాణస్వీకారం చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం ఉదయం ఆయన చేత ఉప రాష్ట్రపతి,రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖర్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ ధనఖర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి పీయూష్ గోయల్, రాజ్యసభ సభ్యులు పలువురు రవిచంద్రకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

వద్దిరాజుకు హృదయపూర్వక శుభాకాంక్షలు

రంగారావు

గోపి

పేదల పెన్నిధి, జనహృదయ నేత, నిత్య చైతన్యశీలి, గొప్ప మానవతామూర్తి, ఆదర్శనీయులు వద్దిరాజు రవిచంద్ర అత్యున్నత చట్టసభ అయిన రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికై పార్లమెంట్ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, జర్నలిస్టు సంఘం నేత కూరాకుల గోపి.

ఏప్రిల్ 7న ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్ష

MODEL SCHOOL BUILDING

గుండాల, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : యాదాద్రి జిల్లా వ్యాప్తంగా తుర్కపల్లి, బొమ్మలరామారం, పోచంపల్లి, లకారం ,నారాయణపూర్, లోతుకుంట, గుండాల ఆదర్శ పాఠశాలలో 2024 25 విద్యా సంవత్సరానికి ప్రతి పాఠశాలలో ఆరవ తరగతిలో ఖాళీగా ఉన్న 700 సీట్లను భర్తీ చేయుటకు జిల్లాలోని 7 ఆదర్శ పాఠశాలలో 1086 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లలో చేరడానికి 600 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఆయా పాఠశాలలో దరఖాస్తు చేసుకున్న ఆరవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఏప్రిల్ 7 ఆదివారం ఉదయం 10 గంటల నుండి12-30 వరకు ఏడు నుండి పదవ తరగతి వరకు ఖాళీ సీట్ల భర్తీకి 2 నుండి 4-30 గంటల వరకు విద్యార్థిని విద్యార్థులు ఏ పాఠశాలలో దరఖాస్తు చేసుకున్నారో ఆ పాఠశాలలో పరీక్షకు హాజరుకావాలని యాదాద్రి జిల్లా డీఈవో నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

టెస్లా కార్యకలాపాలు ప్రారంభించాలి

హైదరాబాద్ (జనంసాక్షి) : భారతదేశంలో టెస్లా కంపెనీ తన కార్యకలాపాలను ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకొని, తన ఫ్యాక్టరీ ఎక్కడ పెట్టాలని అంశం పైన తన కంపెనీ ప్రతినిధి బృందాన్ని పంపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తయారీ ప్లాంట్ ను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి ఉన్న అద్భుతమైన అవకాశాలతో పాటు ప్రోగ్రెసివ్ పారిశ్రామిక విధానాలను కంపెనీకి తెలియజేసి, హైదరాబాద్ నగరంలో టెస్లా బృందం పర్యటించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కంపెనీని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తన శక్తి యుక్తులను అన్నిటిని ఉపయోగించి ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావుని గెలిపించండి

మధిర ఆర్సి,ఎప్రిల్4(జనంసాక్షి): మధిర రెడ్డి గార్డెన్ లో జరిగిన బీజేపీ అసెంబ్లీ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గున్న ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఖమ్మం పార్లమెంట్, అసెంబ్లీ కన్వీనర్ లు పాలుగొని పార్లమెంట్ ఎన్నికల పై కార్యకర్తలకు దిశనిర్దేశం చేయటం జరిగింది,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు పదేళ్ల బీజేపీ, మోడీ పాలనా, సంక్షేమ పథకాలు, ప్రజలలోకి తీసుకువెళ్లి మూడో సారి మోడీ ప్రధాని గెలుస్తారని, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ని కూడా గెలిపించి మోడీ కి మనం అందరం మద్దతుగా నిలవాలని, ప్రతి బీజేపీ కార్యకర్త ఈ 40 రోజులు సమయం ఇచ్చి ఖమ్మం లో బీజేపీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలనీ కార్యకర్తలుకు మార్గనిర్దేశం చేయటం జరిగింఈ కార్యక్రమంలో బీజేపీ బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పార్లమెంట్ ప్రభారీ శ్రీకాంత్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరావు మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శులు, శ్యామ్ రాథోడ్, నున్న రవికుమార్, పెరుమాళ్ళ పల్లి విజయరాజు జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు జిల్లా ఉపాధ్యక్షులు, గుగులోత్ నాగేశ్వరావు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ దళిత మోర్చా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్ మండల అధ్యక్షులు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి నూతక్కి నరసింహారావు వీరపనేని అప్పారావు ఆలస్యం వరప్రసాద్ అల్లిక శ్రీకాంత్ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, దేవరకొండ కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు, తాళ్లూరి సురేష్ మాన్ కి బాత్ జిల్లా కన్వీనర్, మర్శకట్ల స్వర్ణకర్ యువమోర్చ జిల్లా కార్యదర్శి కాసిని నాగభూషణం వివిధ మోర్చా నాయకులు జిల్లా రాష్ట్ర, నాయకులు మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు,

వంగవీడు లో హెల్త్ క్యాంప్..

డెంగ్యూ జ్వరాలపై అవగాహన

మధిర ఆర్.సి ఏప్రిల్ 4.(జనంసాక్షి)

మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హెచ్. వీరబాబు ఆధ్వర్యంలో వంగవీడు గ్రామపంచాయతీ కార్యాలయం లో వైద్య శిబిరం మరియు వైద్య సిబ్బంది తో ఇంటింటికి వెళ్లి డెంగ్యూ లార్వా సర్వే మరియు డెంగ్యూ జ్వరాలపై అవగాహన కలిగించే కార్యక్రమం చేపట్టారు. బిపి, షుగర్, జ్వరాలతో బాధపడుతున్న వారికిపరీక్షలు నిర్వహించి తగిన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఇవ్వటం జరిగింది. అవసరమైన వారికి పీహెచ్సీ నందు సి.బి.పి ప్లేట్ లైట్స్, టైఫాయిడ్, డెంగ్యూ పరీక్షలు కొరకు పి.హెచ్.సి కి పంపటం జరిగింది. అక్కడ అవసరమైన వారికి ఐ.వి ఫ్లూయిడ్స్ ఎక్కించడం జరిగింది. రెండు రోజులు వరకు జ్వరం తగ్గకపోతే మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామస్తులకు ఆరోగ్య అవగాహన కల్పించారు.ఈ హెల్త్ క్యాంపులో వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

౦92 విదేశీ నెంబర్ నుంచి వాట్సాప్ కాల్ వచ్చిందా..?

లిఫ్ట్ చేశారో మీ పని గోవిందా..! - అసలు స్టోరీ ఏంటి అంటే?

ఖమ్మం బ్యూరో,ఎప్రిల్4(జనంసాక్షి): టెలికమ్యూనికేషన్స్ విభాగం (డీఓటీ) మొబైల్ వినియోగదారులకు వాట్సాప్‌లో ౦ 92తో మొదలయ్యే విదేశీ నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ప్రభుత్వ అధికారులుగా చెప్పుకుంటూ దుండగులు ౦92 నెంబర్‌తో స్టార్ట్ అయ్యే నెంబర్ల నుంచి కాల్స్ చేసి బెదిరిస్తున్నట్లు గుర్తించింది.ఈ తరహా నెంబర్స్ నుంచి ఫోన్స్ వస్తే ఎలాంటి సమాచారాన్ని బహిర్గతం చేయవద్దని వినియోగదారులకు సూచించింది.ఈ నేపథ్యంలో డీఓటీ వినియోగారులకు విదేశీ నెంబర్లపై చేసే హెచ్చరికల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.... సైబర్ నేరగాళ్లు సైబర్-క్రైమ్/ఆర్థిక మోసాలకు పాల్పడేందుకు వ్యక్తిగత సమాచారాన్ని బెదిరించేందుకు/దొంగిలించడానికి ఇలాంటి కాల్‌ల ద్వారా ప్రయత్నిస్తున్నారని డీఓటీ పేర్కొంది. ముఖ్యంగా ఫోన్స్ ద్వారా ఏ చట్టబద్ధ సంస్థ అయినా వ్యక్తిగత వివరాలను అడగదని అందువల్ల అప్రమత్తంగా ఉండాలని సూచింది. ముఖ్యంగా ౦92 (పాకిస్తాన్ కోడ్)తో ప్రారంభమయ్యేవిగా గుర్తించింది. ఈ నెంబర్‌ల నుంచి స్కామర్‌లు పౌరులను మోసగించడానికి ప్రయత్నిస్తున్నట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

రక్షణ ఇలా..

సంచార్ సాథి పోర్టల్‌లో రిపోర్ట్ సస్పెక్టెడ్ ఫ్రాడ్ కమ్యూనికేషన్స్ సౌకర్యం ద్వారా ఇటువంటి మోసపూరిత కాల్‌లను నివేదించాలని డీఓటీ ప్రజలను కోరింది.సైబర్ నేరాలు మరియు ఆర్థిక మోసాల కోసం టెలికాం వనరుల దుర్వినియోగాన్ని నిరోధించడంలో ప్రోయాక్టివ్ రిపోర్టింగ్ డీఓటీకు సహాయపడుతుంది.వ్యక్తులు ఇప్పటికే సైబర్ క్రైమ్‌లు లేదా ఆర్థిక మోసాలకు గురైన సందర్భాల్లో సైబర్-క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి సంఘటనలను నివేదించమని లేదా సైబర్ క్రైమ్ అధికారిక పోర్టల్‌ను సందర్శించమని సలహా ఇస్తుంది. ఈ సంవత్సరం ప్రారంభంలో సైబర్ నేరాలు, బెదిరింపులతో సంబంధం ఉన్న అంతర్జాతీయ నంబర్‌లతో సహా 1,500 మంది కాలర్‌లను డీఓటీ సుమోటోగా బ్లాక్ చేసింది. పెరుగుతున్న ఆర్థిక మోసాల దృష్ట్యా ఈ చర్యలు టెలికాం వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి ఉద్దేశించి తీసుకన్నారు.

పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముమ్మర పర్యటన

ఖమ్మం రూరల్,ఎప్రిల్ 4 (జనంసాక్షి): కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గురువారం ముమ్మరంగా పర్యటించారు. ఖమ్మం జూబ్లీక్లబ్ ఫంక్షన్ హాల్ లో వేమి శెట్టి నరేష్ కుమార్తె ఓణీ అలంకరణ వేడుకకు హాజరై దీవించారు. జిల్లా కోర్టు సమీపంలో కార్పొరేటర్ సరిపూడి సతీష్, అల్లీ పురంలో రావూరి సైదుబాబు నూతన గృహప్రవేశాలకు ప్రసాద్ రెడ్డి హాజరై.. శుభాకాంక్షలు తెలిపారు. అల్లీపురంలోనే మధ్యాహ్న భోజనం చేశారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సాయి మదీన పెట్రోల్ బంకును ప్రాంభించారు. ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం లో కంట మహేశ్వరాలయంలో యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గోళ్లపాడు లో కూడా స్వామివారి విగ్రహ ప్రతిష్ట వేడుకకు హాజరయ్యారు. ఇంకా గూడూరు పాడు, జాన్ బాధ్ తండాల్లో వివాహ వేడుకలకు హాజరై.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బోనకల్ గ్రామంలో విషాదం

ప్రమాదవశాత్తు బండి సురేష్ మృతి

బోనకల్ , ఏప్రిల్ 04 (జనంసాక్షి): బోనకల్ గ్రామానికి చెందిన బండి యాకోబు కుమారుడు బండి సురేష్ బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో బోనకల్ మండల కేంద్రంలో గల రైల్వే లైన్ పట్టాలు ఫోన్ మాట్లాడుతూ.. దాటుతుండగా అదే సమయంలో అతివేగంతో వచ్చిన శాతవాహన ఎక్స్ప్రెస్ ప్రమాదవశాత్తు బండి సురేష్ ను తాకటంతో సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. శాతవాహన ట్రైన్ డ్రైవర్ స్థానిక రైల్వే మాస్టర్ కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న రైల్వే సిబ్బంది మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. రైల్వే అధికారులు వెంటనే బండి సురేష్ ను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద వార్త తెలియగానే సురేష్ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సురేష్ కు స్థానికంగా బోనకల్ మండల కేంద్రంలో అనేకమంది మిత్రులు ఉన్నారు. సురేష్ ఎప్పుడు అందరితో కలిసి మెలిసి తిరుగుతుండేవాడు ఈ పిడుగు లాంటి వార్త అందరిని విషాదంలో ముంచింది.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

టేకులపల్లి, ఏప్రిల్ 4 (జనంసాక్షి):

టేకులపల్లి మండలం 9వ మైలు తండ గ్రామానికి చెందిన తేజావత్ నామ జయసుధ ల కుమార్తె, దాసు తండ గ్రామపంచాయతీలోని లచ్చ తండ కు చెందిన బానోత్ కృష్ణ కౌసల్య దంపతుల కుమారుడు పవన్ ల వివాహానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు సునీత చోప్రా ఆశయ సాధనకై ముందుకు సాగుదాం..

ప్రజాసంఘాల నాయకుల ప్రతిజ్ఞ...

ఘనంగా సునీత్ చోప్రా మొదటి వర్ధంతి

ఖమ్మం అర్బన్,ఎప్రిల్4(జనంసాక్షి)

వ్యవసాయ రంగం అభివృద్ధి కావాలని వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం సుదీర్ఘ కాలం పాటు పోరాడిన వ్యక్తి విద్యార్థి యువజన ఉద్యమాలను దేశవ్యాప్తంగా పెంపొందించడంలో అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి సునీత్ చోప్రా అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్ అన్నారు ఈరోజు ఖమ్మం సుందరయ్య భవనంలో సునీత్ చోప్రా మొదటి వర్ధంతి సభను సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సునీత్ చోప్రా వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత సహాయ కార్యదర్శిగా అనేక దశాబ్దాల పాటు పనిచేశారని వ్యవసాయ కూలీలకు వారి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టాలు చేయాలని అనేక డాక్యుమెంట్లు రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు విద్యార్థి దశలో జేఎన్యులో ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి విద్యార్థి హక్కుల కోసం అనేక పోరాటం నిర్వహించారు యువజన ఉద్యమం నిరుద్యోగ సమస్యపై అనేక ఉద్యమాలు నిర్వహించారు 1980లో డివైఎఫ్ఐ అఖిలభారత కోశాధికారిగా పనిచేశారు . పాలస్తీనా ఏర్పాటుకై వారి హక్కుల కోసం ప్రపంచవ్యాప్తంగా పాలస్తీన సంఘీభావ సభల్లో పాల్గొని వారికి మద్దతు తెలియజేశారు 2023 ఏప్రిల్ నాలుగో తేదీన ఢిల్లీ నగరంలో రైల్వే స్టేషన్ లో గుండె నొప్పి వచ్చి మరణించడం జరిగింది ఆయన జీవితాంతం పేద ప్రజల పక్షాన ఉండి పోరాడాడు సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ కార్మిక హక్కుల కోసం పేద వ్యవసాయ కార్మికుల కోసం కూలీల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించినాడు ఆయన ఆశయ సాధనకై ముందుకు సాగుదామని ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పొన్నగంటి సంగయ్య ప్రతాప్ నేనీ వెంకటేశ్వరావు వడ్లమూడి నాగేశ్వరరావు డివైఎఫ్ఐ నాయకులు నరేష్ హుస్సేన్ ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్ సుధాకర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాలలో ఐకెపి కేంద్రాలను

వెంటనే ప్రారంభించాలి

భారత కమ్యూనిస్టు పార్టీ
CPI

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): యాసంగి ధాన్యం చేతికి వచ్చినందున అన్ని గ్రామాల్లో వెంటనే ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్ లో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాసంగి వరి సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రభుత్వం వెంటనే అన్ని గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం మూలంగా రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.దీంతో గిట్టుబాటు ధర లభించక రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. వర్షాభావంతో ఇప్పటికే సగం వరి చేలు ఎండిపోయాయని అన్నారు.ప్రభుత్వం తక్షణమే నిర్ణయించిన మద్దతు ధరల బ్యానర్ పెట్టాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన బోనస్ రూ.500 కూడా ఈ రబీలో రైతుల అకౌంట్ లలో జమ చేయాలని కోరారు.జిల్లాలో అనేక గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే ప్రత్యేక సమావేశం నిర్వహించి తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న గ్రామాలలో అద్దె బోర్లా ద్వారా ప్రజలకు తాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామాలలో ఉన్న చేతి పంపులను వెంటనే రిపేరు చేయాలని కోరారు. జిల్లాలో వేలాది ఎకరాలలో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్న పట్టించుకున్న నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితుల ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చామల అశోక్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కొండలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా రక్షణలో షి టీమ్ బృందాలు

09 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో షి టీమ్ బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ మన్ననలు అందుకుంటున్నాయి నల్లగొండ షీ టీమ్స్ బృందాలు రక్షణ కల్పించే విషయంలోనే కాదు మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ.ఆర్ కోడ్ స్కానింగ్ పద్దతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా పిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నాయి అన్నారు.సామాజిక మాధ్యమాల పట్ల జాగ్రత్తా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాటి ద్వారా పరిచయం పెంచుకోవడం, ఫోటోలు తీసుకొని మోసం చేస్తున్న కేసులు, వాట్సప్ ఫోటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటినే ఆ అమ్మాయికి పంపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అందువల్ల మహిళలు, యువతులు, అమ్మాయిలు చాలా జ్రాగ్రత్తగా ఉండాలని, సామాజిక మాధ్యమాలలో ఫోటోలు షేర్ చేసేటప్పుడు ఆలోచించి పోస్టు చేయాలని సూచించారు. అదే విధంగా పోస్ట్ చేసే ఫోటోలు ప్రైవసీలో ఉండేలా చూసుకోవాలని, సామాజిక మాధ్యమాలలో తెలియని ఫోన్ కాల్స్ వస్తే వాటిని ఎత్తవద్దని సూచిస్తున్నారు.మైనర్ బాలికలపై,మహిళలపై లైంగిక వేదిపులు జరుగుతున్నా మీరు మొదటగానే మాకు తెలియ పరిస్తే మీకు ఇబ్బంధి లేకుండా చూడగలము.మీరు చెప్పకుండా బయపడుతూ ఉంటే సమస్య పరిష్కారము కాదు ఇంకా ఎక్కువగా అవుతుంది కాబట్టి మీరు ఒక్క ఫోన్ కాల్ చేసి చెప్పగలరు అని తెలిపారు. మహిళా సమస్యలపై పిర్యాదు చేయడానికి సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు.నల్లగొండ జిల్లా షీ టీం నెంబర్ 8712670235 జిల్లా ఎస్పీ 8712670200, మిర్యాలగూడ ఇంచార్జీ యస్.ఐ కోటేష 8096004465 నెంబర్లకు నేరుగా పిర్యాదు చేయవచ్చు అని అన్నారు.

త్రాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక పక్క వర్షాభావ పరిస్థితులు మరో పక్క అధిక ఉష్ణోగ్రతలు ఉంటున్నందున ఆదిశగా ఈ మూడు మాసాలు ఎక్కడ కూడ జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో నీటి ఎద్దడి రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం పటిష్ఠ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో నీటి నిల్వలు, లభ్యత, డిమాండ్ లను దృష్టిలో ఉంచుకొని ముందుకెళ్లాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన హాండ్ పంప్స్, పంప్ సెట్స్, ఓపెన్ వేల్స్ అలాగే పైప్ లైన్ లను సత్వరమే అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ఎక్కడ కూడా కొత్త బోర్లకు అనుమతులు ఇవ్వొద్దని, అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో అవసరం మేరకు వ్యవసాయ బోర్ లకు అద్దె బేస్ లో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మున్సిపాలిటీలలో విలీనమైన జిపి లలో అలాగే ఎస్టీ హాబీటేషన్ లలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని సూచించారు.వివిధ గ్రాంట్స్ ద్వారా మంజూరైన పనులు పది రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.తదుపరి మండలాలు, మున్సిపాలిటీ ల వారీగా వివిధ పనులపై సమీక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు ఇప్పటికే పటిష్ఠ చర్యలు చేపట్టామని అన్నారు.రూరల్ ప్రాంతాల్లో ఎస్డిఎఫ్ కింద రూ.363.5 లక్షలతో చేపట్టిన 184 పనులలో 151 పూర్తి కాగా మిగిలిన 33 పనులు పురోగతిలో ఉన్నాయని, డిఎంఎఫ్టి కింద రూ.700.35 లక్షలతో మంజూరైన 278 పనులలో 211 పూర్తి కాగా మిగిలిన 67 పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ఓ అండ్ ఎం కింద రూ.329 లక్షలతో చేపట్టిన 631 పనులలో 238 పూర్తి కాగా,మిగిలిన 393 పనులు పురోగతిలో ఉన్నాయని, అలాగే ఇతర గ్రాంట్స్ కింద రూ.82. 846 లక్షలతో చేపట్టిన 1806 పనులలో 1642 పనులు పూర్తి కాగా, 164 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.అన్ని మున్సిపాలిటీలలో 15వ ఆర్థిక ఫైనాన్స్, డీఎంఎఫ్టీ కింద మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించాలని, కూలీల చెల్లింపుల్లో ఎక్కడ కూడా అలసత్యం వహించరాదని సూచించారు.కొన్ని మండలాలలో ఉపాధి పనులు సరిగా లేవని, ఎక్కువ కూలీలను సమకూర్చి పనులు చేపట్టాలని సూచించారు.తదుపరి మునగాల మండలం మాదారంలో నర్సరీ, పంప్ వెల్ , పైప్ లైన్ ను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక, ఎంబిఎస్సీ వెంకటేశ్వర్లు, జడ్పీ సిఈఓ అప్పారావు, మధుసూదన్ రాజు, ఆర్డిఓలు సూర్యనారాయణ,వేణు మాధవ్, శ్రీనివాస్, ఎంబి ఇంట్రా శ్రీనివాస రావు, అరుణాకర్ రెడ్డి, ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నల్గొండటౌన్, ఏప్రిల్ 04(జనంసాక్షి): నల్లగొండ జిల్లా కమిటీ కార్యాలయంలో నల్గొండ డివిజన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మౌలానా వాహిద్ సాబ్, ఖాదర్ సాబ్, యూసఫ్ అలీ, ఆఫీస్ అన్సారి, రఫిక్ సాబ్, హాజిం, హమీద్, టీఎస్యూటీఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, నలపరాజు వెంకన్న, మురలయ్య, పగిళ్ళ సైదులు మరియు వివిధ మండలాల బాధ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి కి పలువురు పరామర్శ

కొండమల్లేపల్లి ఏప్రిల్ 4 జనం సాక్షి : గుర్రంపోడు మండలం పాశంవారిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఇటీవల కాలుకు గాయం కావడంత శాస్త్రం చికిత్స అనంతరం తమ స్వగృహం హైదరాబాద్ హస్తినాపురంలో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారని సమాచారం తెలుసుకున్న గ్రామ నాయకులు గురువారం అమరావది రమేష్ అమ్మ తమ్ముడు తో కలిసి పాశం గోపాల్ రెడ్డి ని పరామర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం పరితపించే నాయకుడు ప్రజా సమస్యలపై అలు పోరాటం చేసి ప్రజా క్షేమాన్ని ఆకాంక్షించే ప్రజా నాయకుడు రైతు కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదిగి అత్యంత ప్రజాభిమానాన్ని పొందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

ట్రాక్టర్ టూ వీలర్ ఢీకొని వ్యక్తి మృతి..

నేరేడుచర్ల(జనంసాక్షి)న్యూస్.మండలంలోని సోమవారం గ్రామంలో ట్రాక్టర్ మరియు టూవీలర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. నేరేడుచర్ల ఎస్సై అజ్మీర. రవీంద్ర నాయక్ తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన నిడికొండ జానయ్య (49) తన బంధువుల ఇంట్లో సోమారం గ్రామంలోని వివాహానికి హాజరై తిరిగి వెలుతూ ఉండగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి కుమ్మరి కులస్తుడు వాచ్ మెకానిక్ అతను తీవ్రంగా గాయపడంతో మిర్యాలగూడ ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించినట్లు తెలిపారు.అతని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవాలి

కలెక్టర్ హరిచందన

నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 4, (జనంసాక్షి):
ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు లోక సభ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవాలి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు.పోలింగ్ రోజున ఎన్నికల విధులలో ఉంటూ పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయలేని వారు మాత్రమే ఈ సౌకర్యం వినియోగించుకోవాలన్నారులోక సభ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన అత్యవసర సేవలు అందించే శాఖల ఉద్యోగులందరు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు.గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశమందిరంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉన్న ఎఫ్ సి ఐ,బి ఎస్ ఎన్ ఎల్ ,రైల్వే, వైద్య ఆరోగ్య,ట్రాన్స్పోర్ట్,టి ఎస్ ఎస్ పి డి సి ఎల్,పౌరసరఫరాలు, ఎక్సయిజ్,పోలీస్,ఫైం ్,ఇంటలిజెన్స్,ఐ అండ్ పి ఆర్ శాఖల నోడల్ అధికారులతో పోస్టల్ బ్యాలెట్ పై సమీక్షించారు. పై శాఖల అధికారులందరు వారి నియంత్రణలో పని చేసే ఉద్యోగులందరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేందుకు వెంటనే ఫారం-12 -డి ని అందజేసి ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పాలని అన్నారు.ఏ ఒక్క ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం గురించి తమకు తెలియదని చెప్పకూడదన్నారు. ఫారం -12 పొందిన ఉద్యోగులందరు వారి ఎన్నికల డ్యూటీ ఆర్డర్,ఓటరు గుర్తింపు కార్డ్ పూర్తి వివరాలతో,మీడియా ప్రతినిధులైతే ఎన్నికల సంఘం జారీ చేసిన అథారిటీ లెటర్ జతచేసి సంబంధిత నోడల్ అధికారికి నిర్దేశించిన సమయంలో సమర్పించి ధ్రువీకరణ పొంది సంబంధిత ఏ ఆర్ ఓ కు సమర్పించాలని చెప్పారు.పోస్టల్ బ్యాలెట్ పోస్ట్ ద్వారా వేసే ఓటు కాదని,ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఫెసిలిటేషన్ కేంద్రాలకు ఉద్యోగి స్వయంగా వెళ్లి ఓటు వేయాల్సి ఉంటుందని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనే ఉద్యోగుల వివరాలన్నీ ఎక్సెల్ షీట్ లో పొందుపరచాలని జిల్లా నోడల్ అధికారిణి ని ఆదేశించారు.పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు.డి ఆర్ ఓ డి.రాజ్యలక్ష్మి,పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారిని వి.శ్రీదేవి,ఆయా శాఖల పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు హాజరయ్యారు.

నల్గొండలో బీజేపీదే గెలుపు

యువమోర్చా జిల్లా సెక్రెటరీ

నల్గొండటౌన్, ఏప్రిల్ 04(జనంసాక్షి)
నల్లగొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ బహుమతిగా ఇవ్వాలని పేర్కొన్నారు.నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కొరకు తీసుకునే చారిత్రాత్మకమైన నిర్ణయాలకు యువత ముగ్దులై దేశ అభివృద్ధి లో మేము సైతం దేశ ప్రధానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఉత్సాహంగా యువత ముందుకు వస్తున్నారు, రాబోయే రోజుల్లో నల్లగొండ మొత్తం కాషాయమయం చేయడమే ముఖ్య లక్ష్యంగా మా యువత పనిచేస్తుందని ఈ సందర్భంగా యువ మోర్చ జిల్లా సెక్రెటరీ గుండ్లపల్లి శాంతి స్వరూప్ అన్నారు. అలాగే నన్ను జిల్లా యువ మోర్చ జిల్లా సెక్రెటరీగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, యువ మోర్చ అధ్యక్షులు వంగూరి రాఖీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా సెక్రెటరీ నందిపాటి శ్రీకాంత్ , యువ మోర్చా ఐటీ సెల్ కన్వీనర్ చేరుకుపల్లి సాయి కుమార్, అసెంబ్లీ కన్వీనర్ లోహిత్ రెడ్డి,యువ మోర్చ పట్టణ ఉపాధ్యక్షుడు చిట్యాల గోపిరెడ్డి పాల్గొన్నారు.

13-నల్లగొండ పార్లమెంట్
ఎన్నికల కార్యాలయం

ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలి: తాటికొండ సీతయ్య

తుంగతుర్తి మార్చి 4 (జనం సాక్షి)
ఈనెల 6న నాగారం మండల కేంద్రంలోని ఆనంద గార్డెన్స్ లో జరిగే నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ . పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ తో పాటు జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, తడకమల్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, ఉప్పుల నాగమల్లు, గోపగాని వెంకన్న గౌడ్, మురళి, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ ఏప్రిల్ 4 జనంసాక్షి :
ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంఘ బంధం అధ్యక్షురాలు ఇక్కుర్తి యాదమ్మ అన్నా రు. గురువారం మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు ప్రైవేటు వ్యాపారుల దగ్గరకు వెళ్లి నష్టపోకుండా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేం ద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలన్నారు. కార్యక్రమంలో వివికే మార్క జంగయ్య దంతూరి రఘునాథం దేశబోయిన బాలస్వామి గూడూరు కిషన్ రెడ్డి ఎండి జాంగిర్ మహిళా సంఘం సభ్యులు జువ్వగాని జ్యోతి దంతూరి లలిత మంజుల మమత జోకర్ వరమ్మ లచ్చి నర్సమ్మ రైతులు చిట్టబోయిన మదినయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇఫ్తార్ వేడుకలు..

చింతపల్లి ఏప్రిల్ 04(జనం సాక్షి)
పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నేడు ముస్లిం సోదరులకు చింతపల్లి మండల కేంద్రంలో వున్న మసీదులలో తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ చెన్నయ్య బావండ్లపల్లి ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల పవిత్ర పండుగ రంజాన్ మాసం ఉపవాస దీక్షల సందర్భంగా అన్ని మసీదులలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు సందే ఏసు మాదిగ, పాల్గొన్నారు

కొనసాగుతున్న గట్టు మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలు..

చింతపల్లి ఏప్రిల్ 04(జనం సాక్షి)
చింతపల్లి మండల కేంద్రంలో చరిత్ర గల గట్టు మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ,చింతపల్లి గట్టు మైసమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు .ఆయన మాట్లాడుతూ అమ్మవారు దగ్గర భక్తులు ఎవరైతే కోరికలు కోరుతున్నారో ఆ కోరికలను నెరవేరతల్లిగా చింతపల్లి గట్టు మైసమ్మ తల్లి పేరుగాంచిందని అన్నారు. జాతర ఉత్సవములో అమ్మవారి పూజలు, బోనాలు, జాతర, పలహారపు బండ్లు, వనవాసం, అన్నదానం, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గండికోట చంద్రశేఖర్, వందనపు ఆంజనేయులు, పల్లపు ప్రవీణ్ రెడ్డి, సాగర్ రావు, నల్ల శంకర్, ఎండి ఖలేద్, దాచేపల్లి మధు, గోవింద్ శాంతయ్య, ఎర్ర వెంకటయ్య, వరికుప్పల వెంకట్ రాములు, తిరుపతయ్య, బాల్ సింగ్ నాయక్, చేనమోని ఆంజనేయులు, బుచ్చ నాయక్, తదితరులు పాల్గొన్నారు....

అంగ రంగా వైభవంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి ఉత్సవాలు..

చింతపల్లి ఏప్రిల్ 04(జనం సాక్షి)
శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆశీర్వాదం కుర్మేడు గ్రామ ప్రజల పై ఉండాలని రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో కొలువై దీరిన ముత్యాలమ్మ తల్లి జాతర ఉత్సవాలలో మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ దంపతులు పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు.. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న భక్తులే కాకుండా వివిధ గ్రామాల నుండి జాతర మహెూత్సవంలో పాల్గొని వనవాస భోజనానికి చెట్ల కిందికి వెళ్తారు.ఈ కార్యక్రమంలో ఉప్పు శ్రీశైలం, కుంభం శ్రీశైలం గౌడ్, ఆలయ ధర్మకర్త ఉప్పు లింగప్ప, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

ఇజీఎస్ పనులను తనిఖీ చేసిన ఏపీడీ

కారేపల్లి, ఏప్రిల్ 04 (జనంసాక్షి): కారేపల్లి మండలం పోలంపల్లిలో జరుగుతున్న మహత్మగాంధీ జాతీయ ఉపాధీ హామీ పనులను డీఆర్డీఏ ఏపీడీ శ్రీదేవి గురువారం తనిఖీ చేశారు. పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడారు. వర్క్ డిమాండ్‌కు అనుగుణంగా పనులు కల్పిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ వేసవీ దృష్ట్యా రోజు కూలీ రూ.300 పడేలా పనులు చేయించాలని సూచించారు. ఉపాధీ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళ్లాలో పనులు నిర్వహించటం ద్వారా వడ దెబ్బ నుండి రక్షించుకోవచ్చన్నారు. ఉపాధీ పనులలో హాజరు శాతం పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో టీఏ జీ.వసంత్, ఎఫ్ఏ ఎట్టి కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దారావత్ భధ్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

వధువరులను ఆశీర్వదించిన ప్రముఖులు

హాజరైనా మాజీ ఎమ్మెల్యే, మంత్రి క్యాంపు ఇంచార్జీ

కారేపల్లి, ఏప్రిల్04(జనంసాక్షి) : కారేపల్లి మండలం పేరుపల్లిలో గురువారం జరిగిన వివాహ వేడుకకు ప్రముఖులు హాజరైనారు. పేరుపల్లిలో కాంగ్రెస్ నాయకులు బానోత్ వీరభద్రం కుమార్తె శ్రీనందిత పంచాయతీ కార్యదర్శి కుమార్ వివాహ వేడుకలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఇంచార్జీ, తంబూరు దయాకర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బర్రా రాజశేఖర్‌లు హాజరై వధువరులను ఆశీర్వదించారు. నూతన వధువరులకు నూతన వస్త్రాలను అందజేశారు.

బాధితునికి దయాకర్‌రెడ్డి పరామర్శ

పేరుపల్లిలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బండారు నాగేశ్వరరావును మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఇంచార్జీ దయాకర్‌రెడ్డి పరామర్శించారు. నాగేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని అన్ని రకాల సాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ బానోత్ దేవ్లానాయక్, ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరినందరాజ్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ రామ్మూర్తి, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, అజ్మీర నరేష్, గణపారపు లక్ష్మీనారాయణ, ధోని, హేమ్లా, తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శక గ్రంథం దివ్య ఖురాన్ - ముహమ్మద్ ముజాహిద్

ఖమ్మంటౌన్, ఏప్రిల్ 04(జనం సాక్షి): ఈ పవిత్ర గ్రంథాన్ని చదువుతున్నంత సేపు అల్లాహ్ తనతో మాట్లాడుతున్నాడు అనే భావన కలిగి ఉండాలి. చదివిన. వాక్యాలను మనసులో నింపుకొన్నప్పుడే జీవితంలో మార్పు సాధ్యమవుతుంది. ఖురాన్లో అల్లాహ్ అనుగ్రహాల ప్రస్తావన. పచ్చినప్పుడు హృదయం కృతజ్ఞతతో పొంగిపోవాలి. ప్రవక్తల గాథలు విన్నప్పుడు వారిని అనుసరించాలనే ప్రేరణ కలగాలి. దుర్మార్గులు, అత్యాచారుల గురించి చదివినప్పుడు వారిపట్ల విద్వేష కలగాలి. పరలోకం, స్వర్గ, నరకాలు, ప్రళయం గురించి చదివినప్పుడు స్వర్గాన్ని సాధించాలన్న తపన ఏర్ప దాలి. నరకాగ్ని శిక్షలను చదివేటప్పుడు హృదయం కంపించి. పోవాలి. అలాంటి శిక్షల నుంచి కాపాడమని దైవాన్ని వేరుకో ఖుర్ఆన్ ను సుమధురంగా చదవాలి అంటారు. ప్రవక్త మయామ్మద్ (స), ప్రవక్త రోజంతా దైనందిన వ్యవహా రాల్లో లీనమై ఉన్నప్పటికీ ఖురాన్ పారాయణానికి రాత్రిని అనువైన సమయంగా భావించేవారు. సుదీర్ఘ సమయం నమాజులో నిలబడి ఖురాన్ పారాయణం చేసేవారు. ఈ పవిత్ర గ్రంథాన్ని చదివేముందు కారుణ్యాన్ని, సన్మార్గాన్ని ప్రసాదించమని అల్లాహ్ ను వేడుకోవాలి. దీనిని అత్యంత శ్రావ్యంగా (తజ్వీజ్)తో పఠించేవారు స్వర్గదూతలతో ఉంటారు. ఖురాన్ వాక్యాలు అత్యంత శ్రద్ధతో వినాలన్నది. అల్లాహ్ సూచన. వాటిని వినడం అంటే అల్లాహ్ మనతో మాట్లాడుతున్నాడని అర్థం. ఇందులోని ఒక్క వాక్యం విన్నా..రెట్టింపు పుణ్యాలు లభిస్తాయి. అలాంటివారికి ప్రళయం రోజున ఖురాన్ వెలుగుగా దారి చూపు తుంది. ఖురాన్ పఠనాన్ని దిన చర్యలో భాగం చేసుకోవాలి. పలు సందర్భాల్లో ప్రవక్త (స) ఖురాన్లోని కొన్ని ప్రత్యేక వాక్యాలను పఠించేవారు. దానివల్ల అల్లాహ్ రక్షణ వెన్నంటి ఉంటుందన్నది ప్రవక్త ఉద్బోధ. నిద్రకు ఉపక్రమించే ముందు రెండో అధ్యాయంలోని "ఆయతుల్ కుర్సీ" వాక్యాలను తప్పకుండా పఠించే వారు. ఈ వాక్యాలు పఠించినవారి వెంట రాత్రంతా ఒక దైవదూత రక్షణగా ఉంటాడని ప్రవక్త చెప్పారు. దుష్ప్రరణల నుంచి రక్షణ కోసం "సూరె ఫలఖ్, సూరెనాస్ వాక్యాలు పఠించేవాడు. అనారోగ్యానికి గురైన పుడు ఖురాన్ మొదటి అధ్యాయం 'సూరె ఫాతిహా చదివి స్వస్థత పొందేవారు. ఖురాన్ మానవ జీవన గ్రంథం. మనో కాంక్షలను అణచివేచే దివ్యసాధనం. వ్యక్తిత్వ వికాస గ్రంథం. జీవితానికి శాంతిని, పరలోక సాఫల్యాన్ని కలిగించే హితువు, ఎన్నో హృదయ రోగాలకు దివ్య ఔషధం. ఎన్నో సామాజిక రుగ్మతలకు చికిత్స. ఎన్నో సమస్యలకు పరిష్కారం ..

మతోన్మాదశక్తులతో దేశానికి ప్రమాదం

ప్రజా పోరాటాలే కమ్యూనిస్టులు కర్తవ్యం - రాచర్ల జయరామయ్య వర్ధంతిలో వక్తలు

కారేపల్లి, ఏప్రిల్04(జనంసాక్షి) : మతోన్మాద శక్తుల తో దేశానికి దేశానికి తీవ్ర ప్రమాదమని దానిని ప్రజలు గుర్తించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ అన్నారు. కారేపల్లి మండలం చీమలపాడులో గురువారం సీపీఎం నాయకులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రాచర్ల జయరామయ్య 28వ వర్ధంతి జరిపారు. ఈసంధర్భంగా యనమనగండ్ల రవి ఆధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ పెరిగిన ధరలు, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు. అమలు చేయని హామీలు వంటి వాటిని నుండి ప్రజల దృష్టి మరల్చటానికి మత కార్యక్రమాలు, మతాల మధ్య రగడ రాజేస్తున్నారని విమర్శించారు. జయరామయ్య సాయుధ పోరాటంలో నైజాం సైన్యంకు వ్యతిరేకంగా చేసిన పోరాటం చూపిన తెగువతో పాటు ప్రజాసమస్యలపై పోరాడిన తీరు శ్లాఘనీయన్నారు. ప్రజా చైతన్యమే కమ్యూనిస్టుల కర్తవ్యమన్నారు. ప్రజల విశాల దృక్పధంతో రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రజావ్యతిరేక, మతోన్మాధ శక్తులకు బుద్ధి చెప్పాలని కోరారు. అంతకు ముందు జయరామయ్య స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని ఎగరవేసి నివాళ్లు ఆర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర, గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ బాబు, సీపీఎం నాయకులు వల్లబోయిన కొండలరావు, రేమళ్ల వీరస్వామి, రాసబంటి పుల్లయ్య, ఎర్రిపోతు నాగయ్య, ముచ్చర్ల రమేష్, పోతురాజు చంద్రావు, భారత లక్ష్మి, షేక్ చిన్న సైదులు, రాచర్ల రణధీర్, రాచర్ల విజయ్, నాగమణి, మాలోతు హనుమా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దాసరి సాంబ పుట్టినరోజు వేడుక..

- జిల్లా బీసీ సంఘం ఆధ్వర్యంలో...

బూర్గంపహాడ్ ఏప్రిల్ 04 (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల బీసీ సంఘం అధ్యక్షులు దాసరి సాంబ జన్మదిన వేడుకలను గురువారం సారపాక పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు, జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, మండల నాయకులు, చిప్ప రాజు, మహంకాళి సైదయ్య, ఎర్రోజు శంకర్, రమేష్ బాబు, కయుంపాషా తదితరులు వేడుకలలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా మాధారం పాఠశాల వార్షికోత్సవం

ఆకట్టుకున్నచిన్నారుల నాటికలు

కారేపల్లి, ఏప్రిల్04(జనంసాక్షి) : కారేపల్లి మండలం మాధారం ప్రాధమికోన్నత పాఠశాలలో గురువారం వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. 7వ తరగతి విద్యార్ధులకు వీడ్కోలు పలుకుతూ 6వ తరగతి విద్యార్ధులు ఫేర్‌వెల్ డే జరిపారు. ఈసందర్భంగా చిన్నారులు వేసిన మూడు చేపల కథ, ఏ మిస్టేక్ నాటికలు ఆకట్టుకున్నారు. ఈసంద్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు ఆర్. మల్లేశ్వరరావు, అన్నవరపు దామోదర్‌రావు, జీ.వెంకటేశ్వర్‌రావు, బాలిన వెంకటరెడ్డి, డీ.నాగభూషణం, భవాని, హెచ్.భధ్రు, ఎం. చైతన్యలక్ష్మి, గ్రామస్తులు నాగుల్‌మీర, సమ్మక, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావమ్మకు నివాళ్లు ఆర్పించిన నాయకులు

కారేపల్లి, ఏప్రిల్04(జనంసాక్షి) : కారేపల్లి మండలం గేటుకారేపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుడిపూడి నర్సయ్య మాతృమూర్తి గుడిపూడి వెంకట్రావమ్మ ఇటివల అనారోగ్యంతో మృతి చెందారు. వెంకట్రావమ్మ సంస్మరణ కార్యక్రమం గురువారం గేటుకారేపల్లిలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రజినిధులు హాజరై వెంకట్రావమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ బానోత్ దేవ్లానాయక్, సంత ఆలయచైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, ఎన్ఆర్ఐ గుడిపూడి తిరుమలరావు, మండెపూడి వెంకటయ్య, నాగయ్య, కెటల్లి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బానోత్ రామ్మూర్తి, సాయిన్ని తిరుపతిరావు, చెరుకూరి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్‌నాయకులు అజ్మీర వీరన్న, బానోత్ కోటి, గుగులోతు హారు తదితరులు పాల్గొన్నారు.

కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి ఏప్రిల్ 4 జనం సాక్షి :
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మన కార్యాలయం మనందరి కార్యాలయంలో గురువారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్య నాయక్ అధ్యక్షతన చెన్నారం, గుమ్మడవల్లి, కోల్ ముంతల్ పహాడ్ ఎంపిటిసి పరిధిలోని యువజన కాంగ్రెస్ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశనికి పదకొండు గ్రామ పంచాయితీల నుండి యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 17న తుక్కుగూడలో సోనియా గాంధీ 6 గ్యారంటీల హామీని ప్రకటించారని, దేశంలో మడమతిప్పని నాయకురాలు ఎవరైనా ఉన్నారంటే అది సోనియా గాంధీజీ మాత్రమే అన్నారు కేసీఆర్ పదేళ్లపాటు ముఖ్యమంత్రి పదవిలో ఉండి చదువుకున్న యువతకు ఉద్యోగాలు ఇవ్వలేక లీకులు స్కాంలతో విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని అందుకే యువతలో కేసిఆర్ పై ఆసనం పెరిగిందన్నారు దళితులకు మూడెకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, ముస్లిం మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్, ఇంటికో ఉద్యోగం, నియోజకవర్గానికి లక్ష ఎకరాల సాగునీరు వంటి అమలు కాని హామీలిచ్చి తెలంగాణ సమాజాన్ని మోసం చేశారని విమర్శించారు యువకులు రాజకీయాల్లో క్రియాశీలక చురుకైన పాత్ర వహించాలన్నారు యువకుల కోసం అన్ని విధాలుగా వారికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుటకు యువజన కాంగ్రెస్ సైనికులుగా పనిచేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు రామవత్ జగన్ నాయక్, రాణి రాజు నాయక్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, ఏరుకొండ రాము, బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్,ముహమ్మద్ ఫయాజ్, కొత్తగొల్ల నరసింహా, కొండమిది శంకర్, నాగరాజు యాదవ్, పంగ శివ, బొడ్డుపల్లి అనిల్, పిల్లి కృష్ణ యాదవ్, రామావత్ రమేష్, సరిత, రామకృష్ణ, భాస్కర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ద్వారా నిర్దేశించిన సమయంలో రాజకీయ ప్రకటనలకు అనుమతి

నలగొండ బ్యూరో, ఏప్రిల్ 4,(జనం సాక్షి)
లోక సభ ఎన్నికల సందర్భంగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎం సి ఎంసి) ద్వారా నిర్దేశించిన సమయంలో రాజకీయ ప్రకటనలకు అనుమతులను ఇవ్వాలని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు.అంతేకాక ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలని ఆదేశించారు.లోక సభ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎం సి ఎంసి, మీడియా కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మిఖంగా తనిఖీ చేశారు.ఎం సి ఎం సి ద్వారా నిర్వహించే పెయిడ్ న్యూస్,రాజకీయ ప్రకటనల ముందస్తు అనుమతి,సోషల్ మీడియా,తదితర అంశాలను సమీక్షించడమే కాకుండా ఇందుకు సంబంధించిన అన్ని ఫైళ్లు,రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఎప్పటికపుడు చురుకుగా ఉంటూ ప్రింట్ ,ఎలెక్ట్రానిక్ మీడియా లో వచ్చే పెయిడ్ న్యూస్,ప్రకటనలుపరి శీలించాలని, అనుమతులు సకాలంలో ఇవ్వాలని సమాచార శాఖ ఏ డి (డిపిఆర్ ఓ) వెంకటేశ్వర్లు ను ఆదేశించారు.ఈ సందర్భంగాఏ డి యు.వెంకటేశ్వర్లు ఎమ్ సి ఎం సి కార్యకలాపాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఎం సి ఎం సి,డిపిఆర్ ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ELECTION COMMISSION OF INDIA
GENERAL ELECTIONS TO HOUSE OF THE PEOPLE (LOK SABHA)-2024
Media Certification and Monitoring Committee (MCMC)
Nalgonda District / Nalgonda P C-13
CENTRE

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ భవనంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇటీవల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన నూకల సుదర్శన్ రెడ్డిని, పదవి విరమణ పొందిన ఎస్ఐ అలుగుబెల్లి జగన్మోహన్ రెడ్డి ఆ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూకల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైనందున ఆనందంగా ఉందన్నారు.అలుగుబెల్లి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 40 ఏళు పోలీస్ శాఖలో వివిధ హోదాలలో పనిచేసి ఎస్ఐగా పదవి విరమణ పొందినట్లు తెలిపారు. రెడ్డి కుల సంక్షేమానికి తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గోదాల రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి చిలుముల సునీల్ రెడ్డి,కొండపల్లి దిలీప్ రెడ్డి, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, తుమ్మ రామచంద్రా రెడ్డి, దండ వెంకట్ రెడ్డి, కట్కూరి చంద్రారెడ్డి, నూకల రవీందర్ రెడ్డి, యాస లక్ష్మారెడ్డి, బోళ్ల సోమిరెడ్డి,సూరం అనిల్ రెడ్డి, చిలుమల సైదిరెడ్డి, వెన్న వెంకట్ రెడ్డి, పక్కిరు సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలను వెంటనే ప్రారంభించాలి

పెన్ పహాడ్ ఏప్రిల్ 04 (జనం సాక్షి) :
రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కాలం గడుస్తున్నప్పటికీ కాంటాలు ప్రారంభించకపోవడం శోచనీయమని ఈ కాంటాలు వెంటనే ప్రారంభించాలని మాజీ పిఎసిఎస్ చైర్మన్ తూముల సోమేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండలంలో మూడు పిఎసిఎస్, రెండు ఐకెపి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 5 రోజులు అవుతున్నప్పటికీ ఇంతవరకు రైతుల ధాన్యాన్ని కాంటాలు వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక ముందే రైతులు వరి కోతలు ప్రారంభించి తమ దాన్యం సగానికి పైగా మిల్లులకు తరలించి ఆరేమూరేగా అమ్ముకున్నారని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడమే లేటుగా ప్రారంభించి ఇంతవరకు గన్ని బ్యాగులు, కాంటాలు రైతులకు అందుబాటులో ఉంచకపోవడం ఏంటని ప్రశ్నించారు ఇప్పటికైనా రైతుల ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి మద్దతు ధర అందించి రైతులను ఆదుకోవాలని కోరారు...

యువత స్వశక్తితో ఎదగాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదగాలని సూర్యాపేట మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ సలిగంటి సరిత వీరేందర్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప హోటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్ మాట్లాడుతూ కలెక్టరేట్ కు వెళ్లే ప్రజలు భోజనం కోసం ఇబ్బంది పడకుండా ఇక్కడ హోటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. నాణ్యత, రుచికరమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. యువత వ్యాపారంగంలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు ధరావత్ దేవా నాయక్,ధరావత్ లత, చల్లా మధు, శాంతి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్

చండూర్ : ఏప్రిల్ 4,(జనం సాక్షి)
మున్సిపల్ కేంద్రంలోని, స్థానిక మరియా నికితన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి గురువర్రావు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి, యాజమాన్యాన్ని అభినందించారు. చిన్నారులలో ప్రాథమిక స్థాయి నుంచే సామాన్య శాస్త్రం, భౌతిక, రసాయన, సాంఘిక శాస్త్రంలో విద్యార్థులను మెరుగుపరిచారాన్నరు. డాన్ బోస్కో ప్రిన్సిపల్ బాలశౌరి,మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని, క్రమశిక్షణతోనే భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఫాదర్ నరేష్,మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ స్కూల్ ప్రిన్సిపల్ కిరణ్ కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

హుజూర్ నగర్, ఏప్రిల్ 4 (జనంసాక్షి):
పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని ఉన్నత విద్యకు వెళ్తున్న ఐదో తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పై తరగతులకు మంచి అనుభూతిని ఇవ్వాలనే ఉద్దేశంతో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు అన్నారు. విద్యార్థులు ఉన్నతి తరగతిలో చదువుతూ ఎంచుకున్న లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇంచార్జ్ నాగ కన్య, ఉపాధ్యాయులు నాగ మల్లేశ్వరి, ఉమామహేశ్వరి, వెంకటేశ్వర్లు, గౌసియా, నసీమా, నాగలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.